

# వరివేస్తే ఉరి అన్నది మీరు కాదా..?

- బీఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల ఫైర్...

5వ పేజీలో..

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 25, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఓటనే ఆయుధంతో నిద్రపోతున్న

# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- హైదరాబాద్ విషయంలో కుట్రలు
- హైదరాబాద్ లేని తెలంగాణా తల లేని మొండెం లాంటిది
- మళ్లీ మరో 10 ఏళ్ళు ఉమ్మడి రాజదానిగా చేసే కుట్ర
- రైతు బిడ్డను గెలిపించండి
- సత్తుపల్లి, బోనకల్లులో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

ఖమ్మం బ్యూరో, కేవలం న్యూస్

గ్రాడ్యుయేట్ సోదరులు తమ ఓటే ఆయుధంగా మల్చి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పట్టభద్రులకు పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజ యాన్ని కాంక్షిస్తూ శుక్రవారం సత్తుపల్లి, బోనకల్‌లో పట్ట భద్రులతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సమాజానికి సేవ చేయాలనే తలంపుతో వచ్చిన రాకేష్ రెడ్డి ని దండిగా దీవించి, ఆశీర్వదించి శాసన మండలి కి పంపిస్తే నేను అసెంబ్లీలో, ఆయన శాసన మండలి లో ప్రజా సమస్యలపై ప్రభుత్వం తో కొట్లాడతామని చెప్పారు. ఎప్పుడూ మిగతా 2లో..





## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్...

- జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

నకిలీ విత్తనాలు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి, వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన డీలర్లు, విత్తన సరఫరా ఏజెన్సీ లు, విత్తన డిస్ట్రిబ్యూటర్‌లతో కలెక్టర్ అవగాహన, సమాయత్తపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిగతా 2లో..



## హరీష్ రావు, నామ ఎదుట రైతుల ఆవేదన

- రైతు సమస్యలపై అధికారికి ఫోన్

5వ పేజీలో..

## పదేళ్లు పాలించిన టీఆర్ఎస్, బీజేపీ పాలకులు

# చేసిందేమీ లేదు

- సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ రాయల



2 లో

## ఓటనే ఆయుధంతో నిద్రపోతున్న

# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి..)

బీఆర్ఎస్ గెలిచే ఈ సీటు ను మళ్లీ బీఆర్ఎస్సే గెలవబోతుందని స్పష్టం చేశారు. సమయం తక్కువుగా ఉన్నందున ప్రతి గ్రాడ్యుయేట్ గడప తట్టి, ఓట్లు అడగాలని అన్నారు. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పనైపోయిందని, కాంగ్రెస్ అంటేనే దగా.. మోస మని ప్రజలకు స్పష్టమైన క్లారిటీ వచ్చిందన్నారు. బస్ తప్పా అన్నీ తుస్సేనని తేలిపోయింద న్నారు.నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ అందె వేసిన చేయి అన్నారు. వంద రోజులు దాటినా ఒక్క హామీ పత్తా లేదన్నారు. మహిళలకు రూ.2500, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, అవ్వా తాత కు రూ.4 వేల పెన్షన్, స్కూటీ లు, విద్యార్థు లకు రూ.5 లక్షల భరోసా కార్డు, తదితరవన్నీ అబద్దాలేనని తేలిపోయిందని తెలిపారు. నమ్మి ఓట్లు వేస్తే అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్ పాలన ఇక వద్దు రా నాయనా.. అని ప్రజలు అంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అంతా రివర్స్ లో ఉందని ధ్వజమెత్తారు. మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు విజ్ఞతతో ఆలోచించి ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయడమంటే వారి అబద్దాలను కూడా అంగీకరించడమే అవుతుందని అన్నారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మార్చిందని అన్నారు. మునమంతా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారిమేనని, రైతు బిడ్డకు ఓటేసి , నిద్రపో తున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని అన్నారు.ఆనాడు కాంగ్రెస్, బీజేపీ కుట్రల ఫలితంగా జిల్లాలోని ఏడు మండలాలను ఏపీకి అప్పగించాల్సి వచ్చిందని తెలిపారు. మళ్లీ ఇప్పుడు హైదరాబాద్ విషయంలో కుట్రలు చేస్తున్నారని, హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయడంతో పాటు మరో 10 ఏళ్ళు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా చేయాలనే కుట్రలు చేస్తున్నా రని,







హైదరాబాద్ లేని తెలంగా ణా తల లేని మొండెం లాంటిదని హరీశ్ రావు అన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ వరంగల్ లో రైతు కుటుంబంలో పుట్టి పెరిగి, ఉన్నతమైన స్థానాన్ని వదులుకొని ప్రజా సేవ కోసం వచ్చిన రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించా లని కోరారు. నీతి, నిజాయితీ పరుడు, విద్యావంతుడని అన్నారు. ప్రజల్ని అన్నింటా మోసం చేసిన కాంగ్రెస్ ను నిలదీయాలని అన్నారు. అభ్యర్ధి రాకేష్ రెడ్డి మాట్లాడు తూ తనను గెలిపించి శాసన మండలి కి పంపిస్తే ప్రజా గొంతుకనై గర్జించి, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కి ఓటేస్తే ఆయన ప్రభుత్వాన్ని ఎలా ప్రశ్నిస్తారని అన్నారు. హామీలపై, జీవో 46 పై ఎందుకు ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ ను నిలదీశారు. సమాజానికి మంచి చేయాలనే తపనతో వచ్చిన తనకు ఒక్క అవకాశం ఇస్తే నేనేంటో రుజువు చేసుకుంటానని అన్నారు. జీవో 46 కి సంబంధించి న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు. వేల మంది నిరుద్యోగులతో వెళ్లి సీఎం ఇంటి ముందు కూర్చుంటామని చెప్పారు. ఒక్క రూపాయి జీతం తీసుకోకుండా వచ్చిన గౌరవ వేతనం, ఇతర అన్ని రకాల బెనిఫిట్స్ ను సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, నిరుద్యోగు లకు ఖర్చు చేస్తానని వెల్లడించారు. సత్తుపల్లి, బోనకల్లు లో జరిగిన సమావేశాలకు పెద్ద ఎత్తున పట్టభద్రులు హాజరు కావడం విశేషం. సత్తుపల్లి సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షత వహించగా, బోనకల్లు లో జరిగిన సమావేశానికి జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు అధ్యక్షత వహించారు. బోనకల్లులో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, బొమ్మెర రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, జెట్పీటీసీ, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు పాలించిన టీఆర్ఎస్, బీజేపీ పాలకులుచేసిందేమీ లేదు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం, టీజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధ్యాన్యత ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ కొ-ఆర్డినేటర్ రాయల నాగేశ్వరరావు కోరారు. సత్తుపల్లి శాసనసభ్యు లు మట్ట రాగమయి అధ్యక్షతన సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్న రాయల నాగేశ్వరరావు మాట్లాడుతు వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టితో గెలిపించాలని పిలుపునిచ్చారు, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ నాయకులు లక్ష కోట్లు దోచుకున్నారు, మేడిగడ్డ లో రెండు పిల్లర్లు కుంగి పోయాయని ఆయన విమర్శించారు. ఈనాడు ఎమ్మెల్సీ ఓట్ల కోసం మళ్లీ మేడిగడ్డ గురించి హరీష్ రావు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులకు ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు...ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పట్టభద్రులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్...



(మొదటిపేజీ తరువాయి..)

రైతులకు డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రటించవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, రైతులకు నష్టం కలిగిస్తే సహించబోమని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడం కోసం జిల్లాలో పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వ్యాపారులు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కృత్రిమంగా సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తనాలు, ఎరువులు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రశీదు తప్పకుండా ఇవ్వాలని, రశీదులో రైతు పేరు, ఏ విత్తన కంపెనీ తదితర అన్ని వివరాలు వ్రాయాలని, రైతు నుండి సంతకం తీసుకోవాలని అన్నారు. విత్తనాల స్టాక్ షాపులోకి రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు పంపాలని, రిజిస్టర్లు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం విత్తనాలు, పురుగు మందులు ఏవైనా నిల్వలు ఉంటే, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే బాధ్యత, రైతులకు అట్టి విశ్వాసం కల్గించే వ్యవసాయ అధికారులదేనని ఆయన తెలిపారు. జిల్లాలో పత్తి విత్తనాల కొరత లేదని, 5.25 లక్షల ప్యాకెట్లు అవసరం ఉండగా, 5.60 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక బ్రాండ్ మంచిదని రైతుల్లో ప్రచారం చేయకూడదని, రైతులకు మంచి సలహాలు ఇవ్వాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వాడకంపై అవగాహన కల్గించాలని అన్నారు. లైసెన్స్ సస్పెండ్ అయిన వారు, వేరే వారి పేరుపై లైసెన్స్ తీసుకొని షాపులు నడిపితే చర్యలు చేపట్టాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో విత్తనాల అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆయన తెలిపారు. కాటన్ బిజీ3 కి వెళ్ళొద్దని, ఇట్టి రకాన్ని దేశంలో నిషేధించారని, రైతులు మోసపోకుండా చూడాలన్నారు. నెల రోజుల వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు నష్టపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, నకిలీ విత్తనాల విషయంలో జిల్లాలో గత 10 సంవత్సరాల్లో 50 కేసులు నమోదైనట్లు తెలిపారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారి సమాచారం అందించాలని అన్నారు. విత్తన డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు. నకిలీ విత్తనాలతో రైతులకు ఆర్థికంగా, శ్రమ పరంగా ఎంతో ప్రభావం చూపుతుందని, ఇది వారి కుటుంబంలో ఎన్నో సమస్యలు తెస్తుందని ఆయన అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, సీడ్స్ కార్పొరేషన్ ఆర్ఎం ఎన్. భిక్షం, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ లు, ఏజెన్సీ లు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నల్లమల గిరిప్రసాద్ వర్ధంతి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ 27 వ వర్ధంతిని మధిర మండలం తొండల గోపవరం గ్రామంలో సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు గిరిప్రసాద్ స్థూపంవద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి వారికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ తొండల గోపవరం లోని రైతు కుటుంబంలో పుట్టి కమ్యూనిస్ట్ భావజాలానికి ఆకర్షితుడై సాయుధ తెలంగాణా పోరాటంలో ప్రధాన పాత్రపోషించి గిరి దళానికి నాయకత్వం వహించి వీరోచిత పోరాటం జరిపిన మహనీయులు అని కొనియాడారు. కమ్యూనిస్ట్ చీలిక తర్వాత ఖమ్మం జిల్లాలో మిగిలిన కొద్దిమందితో భారత కమ్యూనిస్ట్ పార్టీ %జూ×% ని బలోపేతం చేసి ఖమ్మంజిల్లాలో కమ్యూనిస్ట్ ఉద్యమానికి బాటలు వేసిన మహనీయులు కామ్రేడ్ గిరిప్రసాద్ అని అన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడుగా సిపిఐ లో ఖమ్మం జిల్లాకార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గా, జాతీయ స్థాయిలో సిపిఐ కి ఉప కార్యదర్శిగా,స్వాతంత్ర సమరయోధుల స్క్రినింగ్ కమిటీ చైర్మన్ గా ఉన్నత విలువలతో భాద్యతలను సమర్ధవంతంగా నిర్వహించిన గొప్పనాయకుడు మనప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వకారణం అనిన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మండల కార్యదర్శి ఎం ఏ రహీం, జిల్లాసమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్,మండల కార్యవర్గ సభ్యులు పంగా శేషగిరి, మంగళగిరి రామానుజం, అన్నవరపు సత్యనారాయణ గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొలిశెట్టి రాందాస్, ఎం. వర్ధాచారి వర్ధంతి సభ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం అమరవీరూల స్తూపం వద్ద తొలి మలి దశ ఉద్యమకారుడు స్వర్గీయ కీర్తిశేషులు కొలిశెట్టి రాందాస్ , మరో ఉద్యమకారుడు ఎం.వర్ధాచారి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి బహుళ సంఖ్యలలో ఉద్యమకారులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఆనాడు ఉద్యమంలో ఆయన పడ్డ కష్టాలను మరియు ఉద్యమ స్ఫూర్తి ని పలుమార్లు స్మరించుకొని కొన్నియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎన్.కాంతేశ్వర రావు , కైలాస్ నాథ్, టి రామారావు , ఎండి జాఫర్, సుబ్బారావు, పాలకుర్తి కృష్ణ, కృష్ణ బాబు, దిండిగల రాజేంద్ర, సతం, నర్సిరెడ్డి, రవీంద్ర, సిహెచ్ వెంకటేశ్వర్లు , గోపగాని శంకర్ , మలి దశ మహిళా ఉద్యమకారురాలు ఊర్మిళ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు కొనుగోలుపై రైతులకు అవగాహన

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర మండలంలోని రొంపిమళ్ళ, అత్కూరు, ఖమ్మంపాడు, వంగవిడు, మాటురు, నిధానపురం, ఇల్లూరు గ్రామాలలో విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యమాలు నిర్వహించడం జరిగింది. ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతు సోదరులు సరైన అవగాహన కలిగి ఉండాలి.తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.గ్రామాల్లో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విక్రయిదారుల నుండి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు




చేయరాదు. బిజి-3 పేరుతో చలామణి అవుతున్న హెటి పత్తి విత్తనాలకు జి ఈ ఏ సి అనుమతి లేనందున విత్తనాలను కొనడం, అమ్మడం మరియు సాగు చేయడం నేరము. నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జిఎస్టి నంబరు మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా అంగీకరించాలి. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి. రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు,గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు. గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలి. విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి. విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుంది.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు వంశీ కృష్ణ, సిందుర్, రవితేజ,అమృత, నికిత, శిరీష, ప్రవల్లిక గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పుణ్య దంపతులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మలకు ఘన నివాళులు

**ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్:** పుణ్య దంపతులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మలకు వారి సంతానం, వంశస్తులు, బంధుమిత్రులు ఘనంగా నివాళులర్పించారు. వెంకటనర్సమ్మ 10వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో వద్దిరాజు సోదరులు పూజ చేసి, పిండ ప్రదానం జరిపి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.వద్దిరాజు సోదరులు కిషన్, దేవేందర్, రవిచంద్ర, వెంకటేశ్వర్లు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నెలకొల్పిన స్మృతివనంలో విగ్రహాలకు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. వారి జ్ఞాపకార్థం కుమారులు-కోడళ్లు వద్దిరాజు కిషన్ -శశిరేఖ, వద్దిరాజు దేవేందర్ -ఇందిరమ్మ, వద్దిరాజు రవిచంద్ర (రాజ్యసభసభ్యులు)-



విజయలక్ష్మీ,వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరిలు సుమారు 100మంది బ్రాహ్మణులకు సంభావన అందజేశారు,వారి ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ తిరు అధ్యయనంకు వెంకటనర్సమ్మ చెల్లెలు కమలమ్మ, తమ్ముడు కట్కూరి వెంకన్న,కుమారులు వద్దిరాజు మోహన్-వాసవి, వద్దిరాజు వెంకటేశ్వర్లు-పద్మ,కూతుళ్లు-అల్లుళ్ల శీలం లక్ష్మీ -సత్యనారాయణ, సంగిశెట్టి పద్మ-రామ్మూర్తి, మనవళ్లు వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు గిరినందన్ తదితరులు హాజరై తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే,వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి), సంగిశెట్టి శంకర్,గూడ రాజేష్,వెంపటి ఉపేందర్,నానబాల హరీష్,వేముల శ్రీనివాస్ రెడ్డి,కమటం శ్రీధర్,మాసిరెడ్డి యాకూబ్ రెడ్డి,ఏలేటి వెంకటప్పయ్య తదితరులు వెంకటనర్సమ్మకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమానికి సుమారు 1,000మంది హాజరై భోజనం చేశారు.

## తీన్మార్ మల్లన్న భారీ విజయానికి అంతా కృషి చేయాలి



**వైరా :** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు భారీ విజయాన్ని అందిద్దామని, ఇందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని కాంగ్రెస్ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం వైరా ఠాగూర్ విద్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రవేట్ ఉపాధ్యాయుల సమావేశంలో ప్రసంగించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ప్రజా గొంతుకను చట్టసభలో వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ చేద్దామని అన్నారు. ప్రతి గ్రామంలో కమిటీగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పట్టభద్రుల ఓట్లు అభ్యర్థించాలని కోరారు.

**పట్టభద్రుల వద్దకే మనం: లిమాలోత్ రాందాస్ నాయక్**

గ్రామ గ్రామాన పట్టభద్రుల వద్దకు వెళ్లి..కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాల్సిన ఆవశ్యకత వివరిద్దామని ఎమ్మెల్సీ ఎన్నికల వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ప్రజా సంక్షేమం కోసం, పట్టభద్రుల వాణి వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## గార్లలో ఇంటర్ పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** శుక్రవారం నుండి రాష్ట్వ్యాప్తంగా మొదలైన ఇంటర్ సప్లమెంటరీ పరీక్ష ల సందర్భంగా గార్ల మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరిక్షలు జరుగుతున్నందున విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ వైద్య ఆరోగ్యశాఖ తరుపున ప్రతీ పరిక్ష కేంద్రాలలో ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు, మెడికల్ క్యాంపుకి కావలసిన మందులతో పాటు వైద్య పరికరాలను ఏర్పాటు చేసినట్లు, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ గోవింద రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ అంబెద్కర్ పోలీసు అదికారులు మంగిలాల్, భారతి,వైద్య సిబ్బంది ఏ ఎన్ ఏం పార్వతి, ఆశాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలి...

**మాజీ మంత్రి హరీష్ రావు**

**సత్తుపల్లి, కెరటం న్యూస్:** సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి పట్టభద్రులు తరలివచ్చారు. కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ నామ నాగేశ్వరావు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, పట్టభద్రుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ... న్నికల ముందు అమలుకాని హామీలతో ప్రజలను మోసగించి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని, అటువంటి పార్టీని శాసన



మండలిలో నిలదీయాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి దీవించాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పట్టభద్రుల ఓటర్లకు సత్తుపల్లిలోని సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఎం.ఆర్ గార్డెన్, లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాళ్లలో ఏర్పాటు చేసిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని విద్యార్థి, ప్రభుత్వ, ప్రయివేటు, ఉద్యోగులు తదితర పట్టభద్రులు పెద్ద ఎత్తున హాజరై బి.ఆర్.యస్ పార్టీకి మద్దతు పలికారు. ఉద్యోగులు, నిరుద్యోగులు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.రాకేష్ రెడ్డి ని గెలిపించడం ద్వారా మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ కళ్ళు తెరిపించాలని అన్నారు .నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, రెండు లక్షల ఉద్యోగాలు ఎటు పోయాయని అన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వని కాంగ్రెస్ను ఎన్నికల్లో తరిమికొట్టాలని అన్నారు రాకేష్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండలిలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి పని చేస్తారని చెప్పారు.

## కార్యకర్తలను కాపాడుకుంటాం...

- **మాజీ మంత్రి హరీష్ రావు**



**సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన ప్రమాదవశాత్తు మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులను పంపిణీ జరిగింది.బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి పార్టీ అధికారం ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారు అన్నారు. సత్తుపల్లిలో జరిగిన నియోజకవర్గస్థాయి పట్టబద్రుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలం తుంబురు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జహీర్ పాషా రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు పార్టీ నుండి మంజూరైన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. అదేవిధంగా మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి రవి రోడ్డు ప్రమాదంలో మరణించగా వారికి మంజూరైన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును వారి భార్య ప్రత్తిపాటి మహేశ్వరికి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరావు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్టభద్రుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య ఉన్నారు.

# చిరస్మరణీయుడు గిరిప్రసాద్

- **ఆశయ సాధనకు పునరంకితం కండి**
- **వర్ధంతి సభలో బాగం**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రాజ్యసభ మాజీ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ తెలుగు ప్రజల మదిలో నిలిచిపోయిన మహా రాజకీయ వేత్త అని, నిత్య స్మరణీయుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. యుక్త - వయసులో రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆయన నాటి సాయుధ పోరాటంలో దళ నేతగా వేలాది ఎకరాల భూ పంపిణీ చేయడంతో పాటు -నాటి నిజాం రక్కసి మూకల బంధీలుగా ఉన్న గ్రామాలను విముక్తి చేశాడని ఆయన తెలిపారు. గిరిప్రసాద్ 27వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో కార్పొరేటర్ బిజి క్లెమెంట్ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. సభకు ముందు గిరిప్రసాద్ చిత్ర పటానికి పూలమాలలు -వేసి ఘనంగా నివాళులర్పించారు. పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆవిష్కరించారు. వర్ధంతి సభలో హేమంత రావు మాట్లాడుతూ ఉన్నత -విద్యను వదిలి నాటి తెలంగాణ పరిస్థితులను చూసి నైజాం పాలన అంతం కోసం పని చేస్తున్న ఆంధ్ర మహాసభలో గిరిప్రసాద్ చేరారు. ఆ - తర్వాత గ్రామ రక్షణ దళాల సభ్యునిగా పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో సాయుధ దళాలలో పని చేశారన్నారు. గిరి ప్రసాద్ దళాన్ని చూసి అప్పటి సైనికులు భయపడే వారని దీనిని దృష్టిలో ఉంచుకుని గిరిప్రసాద్ను అంతం చేయడం కోసం తుటాల వర్షం కురిపించారని తుపాకీ గుండ్లకు సైతం ఎదురొడ్డి పోరాడిన మహా యోధుడు గిరిప్రసాద్ అన్నారు. జిల్లా కార్యదర్శిగా, శాసన సభ్యునిగా, రాష్ట్ర కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యులుగా, పార్టీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ సమర యోధుల స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ గా, బహు బాధ్యతలను -గిరిప్రసాద్ నిర్వహించారన్నారు. 1980 దశకంలో రాష్ట్ర కార్యదర్శిగా గిరిప్రసాద్ వ్యవహరిం



చిన తీరు జాతీయ స్థాయి నేతల ప్రశంసలు -అందుకుందన్నారు. రాజకీయా లు భ్రష్టు పట్టి ఎప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని ప్రస్తుత పరిస్థితుల్లో గిరిప్రసాద్ ఆదర్శాలు నిత్యం -మననం చేసుకోవాలన్నారు. నేటి యువతరం గిరిప్రసాద్ పోరాట స్ఫూర్తిని తీసుకుని ప్రజా ఉద్యమ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ ఐ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు -శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, బోదా వీరన్న, చానా, మోహన్రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని విత్తనాలు అమ్మితే చర్యలు..

- **ఏఓ అనిల్ కుమార్**



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** నాణ్యత, అనుమతులు లేకుండా గుడ్డ సంచులతో కంపెనీల పేరుతో గ్రామాలలో తిరుగుతూ విత్తనాలు అమ్మే వారిపట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కే.అనిల్ కుమార్ అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తారనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల విషయంలో చాలా సీరియస్ గా ఉంటుందని ఏఓ కె.అనిల్ కుమార్ గుర్తు చేశారు. శు క్రవారం చింతకాని మండలానికి చెందిన నాగిలిగొండ గ్రామంలో రైతులతో విత్తనాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించవద్దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, రైతులకు నష్టం కలిగిస్తే ప్రభుత్వం సహించబోదని తెలిపారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. మండలంలో దుకాణాలకు విత్తనాల స్టాక్ రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు పంపాలని, రిజిస్టర్లు నిర్వహించాలని అన్నారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రశీదు తప్పకుండా ఇవ్వాలని, రశీదులో రైతు పేరు, ఏ విత్తన కంపెనీ తదితర అన్ని వివరాలు వ్రాయాలని, రైతు నుండి సంతకం తీసుకోవాలని ఏఓ అనిల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకాంత్, పంచాయతి కార్యదర్శి కవిత, పలువురు రైతులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్ లో ఆర్జేసి ప్రచారం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఈనెల 27న జరగనున్న ఎం.ఎల్.సి.ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆపార్టీ ఎం.ఎల్.సి.ఎన్నికల ఖమ్మం ఇంచార్జి గుండాల కృష్ణ శుక్రవారం 23వ డివిజన్లో విస్తృత ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వంతుడైన రాకేష్ రెడ్డి ని గెలిపించడం ద్వారా పట్టభద్రులు తమ సమస్యలను పరిష్కరి ంచుకోవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించి %శీ% దని వీటి సాధనకు సమస్యలపై ప్రశ్నించే వ్యక్తి రాకేష్ రెడ్డి కి మొదటి



ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో 23వ డివిజన్ కార్పొరేటర్ ఎస్. కె . మక్బుల్, పార్టీ నాయకులు ఇలియాస్ పాషా,ఎస్. కె.సలీం,ఎస్. కె లాలా,ఎస్. కె.జమాల్, అజ్జు,ఎం. డి. మునాఫ్ తదితరులు పాల్గొ న్నారు.

